జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 15 నవంబర్ 2026 పేజీలు : 8

అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్

జై సింగ్ రాథోడ్ బదిలీ

నూతన డైరెక్టర్‌గా బలిరాం చిటికె నియామకం



18

సింగరేణిలో 16 మంది

అధికారుల బదిలీలు

మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 16 మంది ఎగ్జిక్యూటివ్ అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ ఏరియాలు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, సేఫ్టీ విభాగాలు, ఇతర కీలక విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కల్పించింది. డిప్యూటీ జనరల్ మేనేజర్లు, అదనపు మేనేజర్లు, ఇతర హోదాల్లో ఉన్న అధికారుల బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తరలో తెలిపారు.

17

విధి ఏరియాలు,
ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు,
విభాగాలకు
స్థానచలనం..

ఈ నెల 21లోపు కొత్త
స్థానాల్లో చేరాలని ఆదేశం

సృజనాత్మకతకు సామాజిక స్పృహ తోడైతే.. అదే 'అవతార్--2026'

ఎథిక్ అకాడమీలో చిన్నారుల
దినోత్సవ వేడుకలు..

15

వినూత్న ఇతివృత్త ఆధారిత
వేషధారణ పోటీ ప్రత్యేక ఆకర్షణ





ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత
బీమా పథకాన్ని అర్హులైన
ప్రతి ఒక్కరూ
సద్వినియోగం
చేసుకోవాలి

8

ఈ నెల 19న
గ్రామాలు, పట్టణ
వార్డుల్లో ప్రత్యేక
నమోదు శిబిరాలు

జిల్లా కలెక్టర్
భవేశ్ మిశ్రా



దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

మంచిర్యాలలో కరపత్రాలు విడుదల చేసిన జిల్లా కార్యదర్శి దేవి పోచన్న



మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో వార్షికోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవి పోచన్న మాట్లాడుతూ.. 2006 నవంబర్ 22న ఆవిర్భవించిన దళిత హక్కుల పోరాట సమితి గత రెండు దశాబ్దాలుగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. నవంబర్ 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న 20వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. దేశంలో దళితులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వేలాది సంవత్సరాలుగా సామాజిక అణచివేతకు గురవుతున్న దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, మహిళలు నేటికీ వివిధ రూపాల్లో వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరా నితనం, కులవివక్ష, దళితులపై దాడులు, భూసమస్యలు, విద్య, ఉపాధి రంగాల్లో అసమానతలు కొనసాగుతున్నాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం సాధన కోసం దళిత సమాజం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దళితులపై దాడులను అరికట్టడంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ వార్షికోత్సవాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా భవిష్యత్తులో దళిత ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే వేదికగా నిలుస్తాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గునిగంట నరసింగరావు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం దేవదాస్, జిల్లా కోశాధికారి మాసు రజిని, నక్క వెంకటస్వామి, దుర్గం సుధాకర్, కర్రె అమృత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





బీజేపీ జిల్లా అధ్యక్షుడి హౌస్ అరెస్ట్..

కార్యకర్తల అక్రమ అరెస్టు

నిరసనకు సిద్ధమైన నాయకులు

మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి విమర్శించారు. భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా చెన్నూరులో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిధంగా మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించిన ఎనగందుల కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందన్నారు. అలాంటి హక్కులను కాలరాస్తూ పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని, అక్రమంగా అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బేర సత్యనారాయణ, పెద్దపల్లి పురుషోత్తం, కర్రె లచ్చన్న, మోటపలుకుల తిరుపతి, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ స్వప్నారాణి, అమీరిశెట్టి రాజ్ కుమార్, నేరేడు కొండ శ్రీనివాస్, తగరం శ్రీనివాస్, అంకం మనోజ్ కుమార్, చిరంజీవి, ముదాం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

సోక్ పిట్ల నిర్మాణానికి స్థలాల గుర్తింపు.. డీఎల్పీఓ పర్యవేక్షణలో మార్కింగ్



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాజంపేట గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మ్యాజిక్ సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణానికి వివిధ ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి మార్కింగ్ చేశారు.డీఎల్పీఓ ఉమర్ హుస్సేన్ పర్యవేక్షణలో సర్పంచ్ బుర్స పోచయ్య, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరభ్రహ్మేంద్ర స్వామి దేవాలయం వద్ద కమ్యూనిటీ సోక్ పిట్, జూబ్లీ మార్కెట్ వద్ద డ్రైనేజీ చివరి పాయింట్‌లో మ్యాజిక్ సోక్ పిట్ నిర్మాణానికి స్థలాలను గుర్తించారు. వ్యవసాయ కార్యాలయం వద్ద పశువుల నీటి తొట్టి ప్రాంతంలోనూ మార్కింగ్ చేపట్టారు. అదేవిధంగా ఇళ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణానికి స్థలాలను గుర్తించి పనులు ప్రారంభించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచ్ బుర్స పోచయ్య తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలంతా భాగస్వాములై గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరారు.

బాలల హక్కులపై ప్రత్యేక బాలసభ

అర్హులకు ఆసరా పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో శనివారం ప్రత్యేక బాలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సమస్యలు, విద్య, ఆరోగ్యం, హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, బాలల భద్రత, సంక్షేమ అంశాలపై చర్చించారు. సభలో చిన్నారులు తమ సమస్యలు, అభిప్రాయాలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్పీఓ ఒమర్ హుస్సేన్, సర్పంచ్ బుర్స పోచయ్య, ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డు సభ్యులు సిదం మీరా, బొట్టుపల్లి లావణ్య, బుర్స నిర్మల, జాబిరి కిషోర్, గులాం జావేద్, బుర్స భూపతి, కుమ్రం వేణు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాలేరాం, అంగన్‌వాడీ టీచర్లు వనిత, రజిని, సునీత, సువర్ణ, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, సిబ్బంది, గ్రామస్థులు, చిన్నారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నెహ్రూ సేవలు చిరస్మరణీయం

ఆసిఫాబాద్‌లో ఘనంగా జయంతి వేడుకలు

ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఆసిఫాబాద్‌లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నెహ్రూ, స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రావర్తి మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విశ్వనాథ్, డీసీసీ ఉపాధ్యక్షులు



తారిఖ్, భీంరావు, కార్యదర్శి నాంపెల్లి శంకర్, షేక్ కాలీం, షేక్ అజీముద్దీన్, జాడి ప్రసాద్, కనక నాగోరావు, మర్రి బాలు యాదవ్, బట్టుపల్లి కమలాకర్, సిడాం తిరుపతి, కాసయ్య, జాడే ప్రభాకర్, రత్నం ఆనందరావు, సత్రవేణి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడలో ఘనంగా బాల గ్రామ సభ, బాలల దినోత్సవం

పిల్లల సమస్యలు విన్న అధికారులు

ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలం లోని మోతుగూడ గ్రామ పంచాయతీ ఎంపీయూపీఎస్ పాఠశాలలో బాల గ్రామ సభ మరియు బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ సీఈవో లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ గ్రామ సమస్యలు, పాఠశాల అవసరాలు, ఆట స్థలం, మంచినీటి సౌకర్యం తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల సూచనలు, సమస్యలను అధికారులు సావధానంగా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, నెహ్రూ జయంతిని



గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మౌనిక, సర్పంచ్ బొట్టుపల్లి గోపాల్, ఉప సర్పంచ్ చునార్కర్ పవన్ కుమార్, వార్డు సభ్యులు విక్రమ్, రాజేందర్, చరన్ దాస్, రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాభిప్రాయాన్ని అణిచివేయలేరు

బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

మంచిర్యాల/చెన్నూర్ , 14, నవంబర్ (ప్రజాజ్యోతి): అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాభిప్రాయాన్ని అణిచివేయలేరని బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించడంతో, ఆ కార్యక్రమంలో పాల్గొనకుండా చెన్నూరు సీఐ బన్సీలాల్ నేతృత్వంలోని పోలీసుల బృందం ఆయనను గృహనిర్బంధంలో ఉంచారు .ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, గత సంవత్సరం రూ. 27 కోట్లు ఖర్చు చేసి నిర్వహించిన భారత్ సమ్మిట్ ద్వారా ఎవరికి ప్రయోజనం చేకూరిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఇస్లామిక్ దేశాల ప్రతినిధులు, కమ్యూనిజం పేరుతో నియంతృత్వాన్ని ప్రోత్సహించే దేశాల ప్రతినిధులు, జార్జ్ సోరోస్ వంటి వ్యక్తులు, ప్రోగ్రెసివ్ అలయన్స్, ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ సంస్థలకు ఈ సమ్మిట్‌లో భాగస్వామ్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తోందని విమర్శించారు. ప్రోగ్రెసివ్ అలయన్స్ సంస్థలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాశ్వత



సభ్యుడిగా ఉండటం గమనార్హమన్నారు. ఈ సంస్థల ప్రేరేపణతో నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో అల్లర్లు, అలజడులు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థలను అస్థిరపరిచే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ఇదే తరహాలో ఈ సంస్థల సహకారంతో 2029లోపు దేశంలో అలజడులు సృష్టించి, తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎంతమాత్రం సాగనివ్వరని హెచ్చరించారు. గృహనిర్బంధంలో ఉన్న నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌కు జిల్లా అధికార ప్రతినిధి గర్రెపల్లి వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, మాణిక, రైతు శంకర్, చెన్నూరు రూరల్ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, నాయకులు వెంకట్, సాటారి వెంకటేష్ తదితరులు సంఘీభావం తెలిపారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ కొట్నాక భీంరావ్ అన్నారు. శనివారం కనర్‌గాం గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగురాలు, ఒంటరి మహిళకు నూతనంగా మంజూరైన పింఛన్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం జీవన్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య చ్యరీ, వార్డు సభ్యులు కోవా ధర్ము, సిడం దుందేరావు, బోర్కుటే అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

బైపాస్‌పై లారీల పార్కింగ్.. బాలుడి ప్రాణం బలి!

ఈ కడుపుకోతకు కారణమెవరు? అధికారుల నిర్లక్ష్యమా?





ఆసిఫాబాద్, నవంబర్ 14 ప్రజా జ్యోతి మోతుగూడ బైపాస్ రోడ్డుపై లారీల పార్కింగ్ ఓ బాలుడి ప్రాణాన్ని బలిగొంది. రహదారిపైనే భారీ లారీలను నిలిపి ఉంచడంతో జరిగిన ప్రమాదంలో చౌదరి రాము, చౌదరి రోజా దంపతుల చిన్న కుమారుడు చౌదరి వర్షిత్ (10) మృతి చెందాడు. ఇద్దరు కుమారుల్లో చిన్నవాడైన వర్షిత్ మృతితో ఆ తల్లిదండ్రుల గుండె పగిలేలా రోదిస్తున్నారు. ఆడుతూ పాడుతూ తిరగాల్సిన బాలుడు విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.మోతుగూడ బైపాస్ రోడ్డుపై నిత్యం లారీలను రహదారిపైనే నిలిపి ఉంచుతుండటంతో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యపై ప్రయాణికులు, స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని వాపోతున్నారు. లారీల పార్కింగ్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిసినా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.ఒక చిన్నారి ప్రాణం పోయిన తర్వాత స్పందిస్తారా? ఈ కడుపుకోతకు కారణమెవరు? మరో కుటుంబానికి ఇలాంటి విషాదం ఎదురుకాకుండా అధికారులు ఇప్పటికైనా మేల్కొని రహదారిపై లారీల పార్కింగ్‌ను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్‌బర్డెన్ తొలగింపును వేగవంతం చేయాలి

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి

కొత్తగూడెం రీజియన్‌లోని నాలుగు ఏరియాల ఓవర్‌బర్డెన్ ఏజెన్సీలకు సింగరేణి సీఎండీ ఆదేశం

మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఓవర్‌బర్డెన్ తొలగింపును లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతం చేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా ఓవర్‌బర్డెన్ తొలగింపు కాంట్రాక్టు ఏజెన్సీలు తగిన సంఖ్యలో యంత్రాలు, మానవ వనరులను సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం, సత్తుపల్లి, మణుగూరు, ఇల్లందు నాలుగు ఏరియాల జనరల్ మేనేజర్లు, ఓవర్‌బర్డెన్ తొలగింపు ఏజెన్సీల ప్రతినిధులతో సీఎండీ సుదీర్ఘ సమీక్షను శనివారం నిర్వహించారు. ఆయా ఏరియాల్లోని ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి సంస్థ ప్రతిరోజూ తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75 వేల టన్నుల బొగ్గును సరఫరా చేయాల్సి ఉంటుందని, అదే సమయంలో సంస్థతో ఇంధన సరఫరా ఒప్పందాలు చేసుకున్న ఇతర విద్యుత్ కేంద్రాల అవసరాలకు కూడా బొగ్గును రవాణా చేయాల్సి ఉంటుందని సీఎండీ తెలిపారు. ఈ అవసరాలను తీర్చడంతో పాటు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే ఓవర్‌బర్డెన్ తొలగింపు నిర్దేశిత లక్ష్యాల మేరకు జరగాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ లక్ష్యానికి అనుగుణంగా ఓవర్‌బర్డెన్ తొలగిస్తేనే దాని కింద ఉన్న బొగ్గును వెలికితీసి ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలు కలిపి ప్రతిరోజూ 14.15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని సాధించాలని, ఇందులో కొత్తగూడెం రీజియన్ పరిధిలోని నాలుగు ఏరియాలు కలిపి రోజుకు 5.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఓవర్‌బర్డెన్ తొలగింపులో అలసత్వం ప్రదర్శించే కాంట్రాక్టు ఏజెన్సీల పట్ల యాజమాన్యం ఉదాసీనంగా ఉండబోదని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాలుగు ఏరియాల వారీగా బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు లక్ష్యాలను సీఎండీ స్పష్టం చేశారు. కొత్తగూడెం ఏరియాలో ప్రతిరోజూ 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తూ 55 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించాలని, సత్తుపల్లి ఏరియాలో రోజుకు 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు 2.40 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించాలని ఆదేశించారు. అలాగే మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అనుగుణంగా 2.25 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ఇల్లందు ఏరియాలో రోజుకు 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తూ 10 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా ఏరియాల అధికారులు గనుల్లో ప్రస్తుతం కొనసాగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా పరిస్థితులను సీఎండీకి వివరించారు. ప్రతి అంశాన్ని కూలంకషంగా పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. బొగ్గు ఉత్పత్తిలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా



పాటించాలని, నాణ్యతతో కూడిన బొగ్గు రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే కొద్ది నెలల్లో కాంట్రాక్టు కాలపరిమితి ముగియనున్న గనులకు సంబంధించి కూడా సమీక్షించి, ఆయా గనుల కొత్త కాంట్రాక్టు ప్రతిపాదనలను త్వరితగతిన రూపొందించి అవసరమైన అనుమతులు పొందాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎండీతో పాటు సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (సీపీపీ) దేవేందర్, కొత్తగూడెం ఏరియా జీఎం వెంకట రమణ, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, సత్తుపల్లి ఏరియా జీఎం వెంకటాచారి, ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్యతో పాటు కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, సంబంధిత గనుల అధికారులు, ఓవర్‌బర్డెన్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న డా. జనక్ ప్రసాద్

సామాజిక న్యాయం, కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక చర్చ

మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 13న నిర్వహించిన ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్--2026లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ సదస్సుకు సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ -- సామాజిక న్యాయం' ప్రత్యేక ప్యానెల్ చర్చలో డా. జనక్ ప్రసాద్ పాల్గొని పలు కీలక అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ చర్చలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు, శ్రీరాంపూర్ బ్రాంచ్ సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్--2026తో రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంతో పాటు, భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని అన్నారు. ఈ భారత్ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. జనక్ ప్రసాద్ పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సుమారు 70 దేశాల నుంచి వెయ్యి మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ సదస్సు ద్వారా తెలంగాణలోని అభివృద్ధి అవకాశాలు, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల అనుకూల వాతావరణం ప్రపంచానికి పరిచయం అయ్యే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు తెలంగాణ వైపు ఆకర్షితులైతే రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, ఆర్థిక వనరులు సమకూరడంతో పాటు పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు మార్గం సుగమమవుతుందని అభిప్రాయపడ్డారు. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. సమ్మిట్‌లో నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ సామాజిక న్యాయం' ప్యానెల్ చర్చలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి, కార్మికుల సంక్షేమం, ఆర్థిక సాధికారత, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై చర్చించడం అభినందనీయమన్నారు. ఈ చర్చలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఏఐసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య తదితరులతో కలిసి డా. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ



సమావేశంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతో పాటు, రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, నిధులు సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా కార్మికులు, పేదలు, వెనుకబడిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలని జెట్టి శంకర్రావు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

ప్రకృతిమిత్రులుగా మారితే 'ఎల్‌నినో' ప్రభావాన్ని ఎదుర్కోవచ్చు

ప్రతి పౌరుడు ప్రకృతి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి

ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకుడు, ప్రభుత్వ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్







మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): మానవ తప్పిదాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించి, వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతిమిత్రులుగా మారాలని ప్రకృతిమిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ వాల్టా అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల డిగ్రీ, పీజీ కళాశాల బాలికల వసతి గృహంలో శనివారం జిల్లా అధ్యక్షుడు కొత్తూరి ముకుందం ఆధ్వర్యంలో 'ఎల్‌నినో వాతావరణ మార్పులు.. కారణాలు.. మానవ బాధ్యత' అనే అంశంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల ప్రపంచవ్యాప్తంగా భూతాపం పెరుగుతోందని, భూమధ్యరేఖ సమీపంలోని పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అధికంగా పెరగడం వల్ల ఎల్‌నినో, సూపర్ ఎల్‌నినో వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. దీనికి మానవుడి ప్రకృతి విధ్వంసక చర్యలే ప్రధాన కారణమవడం ఆందోళనకరమన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత రాజ్యాంగంలోని 51(ఎ)(జి) అధికరణం ప్రకారం ప్రతి పౌరుడు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ బాధ్యతను స్వీకరించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్‌నినోపై అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ప్రకృతిమిత్ర సభ్యులతో కలిసి విద్యార్థినులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. జీవరక్షక ట్రస్టు సహకారంతో పర్యావరణ మిత్ర సంచులను విద్యార్థినులకు ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు కొత్తూరి ముకుందం, ప్రధాన కార్యదర్శి న్యాయవాది ఎస్. హర్జిత్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రకృతి పరిరక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పౌరుడు ప్రకృతి వనరులను బాధ్యతగా, పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు. ప్రముఖ తెలంగాణ జానపద గాయని తేలు విజయ ప్రత్యేక ఆహ్వానితురాలిగా పాల్గొని ప్రకృతి పరిరక్షణపై తన పాటలతో విద్యార్థినులను అలరించారు. ప్రకృతిమిత్ర కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దేవనపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎల్‌నినోపై విలువైన సమాచారాన్ని అందించి విద్యార్థినులకు అవగాహన కల్పించిన ప్రకృతిమిత్ర సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వృక్ష ప్రేమికుడు పల్లె సత్యనారాయణ, ప్రకృతిమిత్ర సభ్యులు గద్దె రవికుమార్, బత్తిని శ్రీనివాస్, సత్యనారాయణ, హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహనతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

మంచిర్యాల, 14, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ కలిసి రోగులకు మధుమేహ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధుమేహాన్ని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చన్నారు. మధుమేహం అంటే రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటమని, ఇది ప్రధానంగా జీవనశైలి మార్పులతో ముడిపడి ఉండే అసంక్రమిత వ్యాధి అని తెలిపారు. తరచుగా అలసట, అధిక దాహం, ఎక్కువసార్లు మూత్ర విసర్జన, అధిక ఆకలి, బరువు తగ్గడం, కంటి చూపు మసకబారడం, గాయాలు త్వరగా మానకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన వారు, అధిక బరువు ఉన్నవారు, కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు, గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లు పైబడిన వారందరికీ మధుమేహం తదితర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధుమేహం పట్ల భయపడాల్సిన అవసరం లేదని, సరైన జీవనశైలి, ఆహారపు అలవాట్లతో వ్యాధి ముప్పును తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, మిఠాయిలు, చక్కెర అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిమితం చేయడం వంటి జాగ్రత్తలు పాటించాలన్నారు. తగినంత నిద్ర, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ కూడా అవసరమని తెలిపారు. మధుమేహాన్ని గుర్తించేందుకు ఉపవాస రక్తంలో చక్కెర పరీక్షతో పాటు భోజనం చేసిన రెండు గంటల తర్వాత రక్తంలో చక్కెర పరీక్ష చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ద్వారా పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .మధుమేహం ఒక్కసారిగా వచ్చే వ్యాధి కాదని, ప్రీ-డయాబెటిస్ దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే మధుమేహం వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రజలందరూ మధుమేహంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కూడా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వివరించారు .



పరందోలీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కేరమేరి నవంబర్ 14 ప్రజా జ్యోతి కేరమేరి మండలంలోని పరందోలీ గ్రామ పంచాయతీలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయుడు ప్రదీప్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలల అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబారి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలలే దేశ భవిష్యత్తు.. వారి కలలను సాకారం చేసేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్





ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 14, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ పట్టణంలోని విస్డమ్-- ఎక్స్ లెన్స్, లక్ష్య కాకతీయ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీ ష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో విద్యార్థుల ను ఉద్దేశించి ఆమె మాట్లా డుతూ బాలల దినోత్సవం అనేది పిల్లల హక్కులు, వారి భవిష్యత్తు, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ, సృజనా త్మకత దాగి ఉంటాయని, వాటిని వెలికితీ సేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు నిరంతరం ప్రోత్సహిం చాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుం చే మంచి లక్ష్యా లను ఏర్పర చుకొని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక బాధ్యతలపై కూడా అవగాహన పెంచు కోవాలని సూచించారు. ఓటశశములకు భయపడ కుండా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ తల్లిదండ్రుల కు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు హితవు పలికారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. విద్యార్థుల కలలకు సరైన దిశానిర్దేశం, ప్రోత్సాహం అందిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆమె ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన ఉత్సాహం, ప్రతిభను అభినందించారు.

సంగ్వి జీపీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కేరమేరి నవంబర్ 14 ప్రజా జ్యోతి కెరమెరి మండలంలోని సంగ్వి గ్రామ పంచాయతీలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొని బాలల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, పిల్లల భవిష్యత్తుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సర్పంచ్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం

జిల్లావ్యాప్తంగా పోలీసుల ప్రత్యేక తనిఖీలు

31 కేసులు నమోదు.. మద్యం, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం





ఆసిఫాబాద్నవంబర్ 14 ప్రజా జ్యోతి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు. పాఠశాలల పరిసరాల్లో మద్యం, గుట్కా, సిగరెట్ల అక్రమ విక్రయాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ ఆదే శాల మేరకు శనివారం ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, కాగజ్ నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ఇతర వ్యాపార కేంద్రాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్, కోట్పా చట్టాల కింద మొత్తం 31 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా 3.24 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యంతో పాటు పెద్ద మొత్తంలో పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.పాఠశాలల సమీ పంలో నిషేధిత ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. ఇలాంటి అక్రమ విక్రయాలు గుర్తిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, డయల్ 112కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ బృందాలు పాల్గొన్నారు.

కొత్త లబ్ధిదారులకు చేయూత పత్రాల పంపిణీ



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చిట్ల నారాయణ ఆసిఫాబాద్ : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చిట్ల నారాయణ అన్నారు. ఆసిఫాబాద్ మండలం చోర్పల్లి గ్రామంలో శనివారం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లకు సంబంధించి 30 మంది లబ్ధిదారులకు ప్రొసెసింగ్ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కమ్మరి పెంటయ్య, చిట్ల నారాయణ, వార్డు సభ్యులు లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా చిట్ల నారాయణ మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధుల సమన్వయంతో పరిష్కరించి చోర్పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పెన్షన్లు మంజూరు కావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

బాలల భవిష్యత్తే దేశ భవిష్యత్తు



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నెహ్రూ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని, బాలల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నెహ్రూ, స్వాతంత్ర్యం అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. పిల్లలంటే ఎంతో ప్రేమ కలిగిన నెహ్రూను చిన్నారులు ముద్దుగా చాచా నెహ్రూ అని పిలుచుకునేవారని గుర్తు చేశారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించాలన్నదే ఆయన ఆశయమని, నేటి యువత ఆ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప్పుల కృష్ణ, సీనియర్ నాయకులు మండోకర్ మల్లయ్య, ఉప్పె ధర్మాజీ, శివాజీ, ఉపాధ్యక్షులు మారుతీ, షేక్ ఆస్పక్, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శరత్ గైక్వాడ్



బాసర నవంబర్ 14 (ప్రజా జ్యోతి) తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన గురుశ్రేష్ఠ అవార్డు ప్రదానోత్సవంలో బాసర నాగభూషణ విద్యాలయానికి చెందిన ఉపాధ్యాయుడు శరత్ గైక్వాడ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి నిర్వాహకులు ఈ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా శరత్ గైక్వాడ్ మాట్లాడుతూ.. తన విద్యా సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన ప్రతినిధులకు, తనను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ జారికోటే బాబురావు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న విజేత ఉపాధ్యాయులు



ఖానాపూర్ : ఖానాపూర్ లోని విజేత పాఠశాల కు చెందిన నలుగురు ఉపాధ్యాయులు గురు శ్రేష్ఠ అవార్డును అందుకున్నారు. నిర్మల్ పట్టణం లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి గురు శ్రేష్ఠ అవార్డు కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా విజేత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సుస్మిత , రమ, శైలజ, మమతలు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాద్యయులు మాట్లాడుతూ పాఠశాలలో తమ పంతుగా విధులను నిర్వర్తించినందుకు కాను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, జిల్లా, మండల ట్రస్మ మా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇందులో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ కావ్య, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు శేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పడాల ప్రభాకర్, ఖానాపూర్ మండల

గొండు గూడ జీపీ పరిధిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కేరమేరి నవంబర్ 14 ప్రజా జ్యోతి కేరమేరి మండలంలోని గొండు గూడ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో కార్యక్రమం ఉత్సా హంగా సాగింది. ఈ సందర్భంగా బాలల దినోత్సవ ప్రాముఖ్యత ను వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు, సర్పంచ్, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) పుస్తక పఠనం మనిషి జీవి తానికి విజ్ఞానాన్ని, వికాసా న్ని, వివేకాన్ని అందించే అ మూల్యమైన సాధనం. గ్రంథాలయాలు సమాజా అభ్యున్నతికి, విద్యార్థుల భవి ష్యత్తుకు, యువతలో సృజ నాత్మక ఆలోచనలకు పు నాదులుగా నిలుస్తున్నాయి. స్థానిక గిరిజన డిగ్రీ కళాశాలలో 59వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలను 14 నవంబర్ 2026 నుండి 20 నవంబర్ 2026 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పుస్తక పఠన సంస్కృతిని పెంపొందించ డం, ప్రతి విద్యార్థి రోజు కొంత సమయాన్ని పుస్తక పాఠ నానికి కేటాయించాలని, గ్రం థాలయాలను సద్వినియో గం చేసుకునేలా ప్రోత్సహించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముంత జ్ బేగం, అధ్యాపకులు తెలిపారు. సమాజానికి విజ్ఞానా న్ని పంచే జ్ఞాన దీపాలైన గ్రంథాలయాల గురించి ప్రజల్లో కి తీసుకెళ్లడంలో పత్రికా రంగం పాత్ర ఎంతో కీలకమైం దని, డిగ్రీ కళాశాలలో నిర్వ హించనున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలను మీ

నాగభూషణ పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు







బాసర నవంబర్ 14 (ప్రజా జ్యోతి) తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ట్రాస్మా నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన గురుశ్రేష్ఠ అవార్డు ప్రదానోత్సవంలో బాసరలోని నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ జారికోటే బాబురావు, పాఠశాల ఉపాధ్యాయు లు రవి కుమార్, శరత్ గైక్వాడ్, సంతోషం, వింధ్య ఉత్తమ ఉపాధ్యాయ (గురుశ్రేష్ఠ) అవార్డులు అందుకున్నారు. విద్యారంగం లో అందిస్తున్న సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని గుర్తించి నిర్వాహకులు వీరికి ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల కావ్య గణేష్ చక్రవర్తి, వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి తదితర ప్రముఖులు హాజరయ్యారు. ట్రాస్మా స్టేట్ ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్ రావు, కోశాధికారి జయసింహ గౌడ్, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ఈ గుర్తింపు రావడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

ఈ నెల 19న గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 14 ,(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేయనున్న ప్రతిష్ఠాత్మక ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం’ను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. కుటుంబానికి జీవనాధారమైన ప్రధాన సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతోందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద కుటుంబంలోని ప్రధాన సంపాదనపరుడికి బీమా రక్షణ కల్పిస్తామని, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు.భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల స్థాయిలో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించి, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ నంబర్లు, బీమా పొందే ప్రధాన సభ్యుడి వివరాలు, నామినీ వివరాలతో దరఖాస్తులను సేకరించనున్నట్లు తెలిపారు. నామినీ మైనర్ అయితే వారి సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆధార్, నామినీ తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన దరఖాస్తులను డిజిటల్ విధానంలో నమోదు చేసి, స్కాన్ కాపీలను సంబంధిత బీమా సంస్థకు పంపించడంతో పాటు, అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచనున్నట్లు తెలిపారు.బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి ద్వారా వివరాలు నమోదు చేసి, సంబంధిత అధికారుల పరిశీలన, జిల్లా స్థాయి ఆమోదం అనంతరం బీమా సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తారని వివరించారు. అర్హత నిర్ధారణ పూర్తయిన తర్వాత రూ.5 లక్షల బీమా పరిహారాన్ని నామినీ బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ బీమా భద్రతపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ఒక్క కుటుంబం నమోదు కాకుండా మిగిలిపోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కావున అర్హులైన కుటుంబాలు ఈ నెల 19న నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలకు అవసరమైన వివరాలతో హాజరై, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

సోనాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



సోనాల, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):భారత తొలి ప్రధాని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సోనాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సోనాల మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కే. మహిమూద్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన వేసిన పునాదులు దేశ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని పేర్కొన్నారు. నెహ్రూ ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కే. మహిమూద్,ఫోక్స్ మెంబర్ రామచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు కాడార్ల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలాజీ, అమృ తరావ్ పాటిల్, నరేందర్, రాజారాం, జాకు తదితరులు పాల్గొన్నారు.

ఘణంగా చాచా నెహ్రూ జయంతి

నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్
బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) దేశ స్వాతంత్ర్యం కోసం ఎం తగానో కష్టపడి, స్వాతం త్ర్యా నంతరం దేశ మొట్ట మొదటి ప్రధానిగా పనిచేసి న మహనీయులు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ సేవలను భారత జాతి ఎన్నడూ మరిచిపోలేదని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నవంబర్ 14న నెహ్రూ జయంతి, బాలల దినోత్స వాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల చాచా నెహ్రూ విగ్రహానికి చై ర్మెన్ మార్కెట్ కమిటీ అధి కారులు, సిబ్బందితో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భారత తొలి ప్ర ధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని భారత దేశమంతటా బాలల దినో త్సవంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. “నేటి బాల లే రేపటి పౌరులు” అని గుర్తు చేసేదే బాలల దినోత్సవ మని, పెద్దలు పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వే సేందుకు తమవంతు సహ కారం అందించాలని పిలు పునిచ్చారు. తెలంగాణ ప్ర భుత్వం బాలల అభివృద్ధికి, విద్యార్థులకు అన్ని అవకా శాలు కల్పిస్తూ గురుకులా లు ఏర్పాటు చేస్తోందని పే ర్కొన్నారు. మనమంతా నె హ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధ నకై పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ రాజ్ కిరణ్, అసిస్టెంట్ మార్కెట్ సూపర్ వైజర్ స్వామి, ఎల్‌డీసీ అవి నాష్, జూనియర్ మార్కెట్ సూపర్‌వైజర్ హసన్, హరీ ష్, మోసిన్, అల్లూరి భూ మారెడ్డి, మనోజ్, ప్రఫుల్, నాగన్న, శివ్వరెడ్డి, విశాల్, త్రిషల్, గణేష్, దినేష్, రవి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణకు ఆహ్వానం



ఖానాపూర్ నవంబర్ 14(ప్రజా జ్యోతి) పవిత్ర ఉత్తరవాహిని గౌతమీనది తీరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ ప్రాంతంలో గల భక్తాదులచే నిర్మించిన శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ 42 వార్షికోత్సవం జరగనుంది ఈ మేరకు ఖానాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణదాత కల్వకుంట్ల నారాయణకు లక్ష్మి వెంకటేశ్వర ఆలయ దేవాలయ కమిటీ అధ్యక్షులు అడ్డ గట్లరాజన్న తో పాటు కమిటీ నాయకులు రామ్ లక్ష్మణ్ పేలాల భీమన్న ఉషలవార్ సుధాకర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ తదితరులు ఆహ్వానించారు వార్షికోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు కమిటీ అధ్వర్యంలోని పట్టణంలో గల ముఖ్య నాయకులు అందర్నీ స్వయంగాకలిసి ఆహ్వాన పత్రాలు ఇస్తూ సాదరంగా కమిటీ ఆహ్వానిస్తుంది

గ్రామసభలో బాలల అభిప్రాయాలకు చోటు

బాలల సంక్షేమమే లక్ష్యంగా ప్రత్యేక సభ



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని కనర్‌గాం గ్రామపంచాయతీలో శనివారం బాలల గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కొట్నాక భీంరావు, ఉపసర్పంచ్ దుర్గం జీవన్, కార్యదర్శి సౌమ్య ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్యాభివృద్ధి, పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ, వారి సమస్యలను తెలుసుకున్నా రు. బాలల సంక్షేమం, భద్రత, విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్







ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 14, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో న వంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనం గా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ముఖ్యంగా విద్యార్థులు చిన్నప్ప టి నుంచే పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తకాలు మనకు విజ్ఞానాన్ని అందించడం తోపాటు ఆలోచనా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొంది స్తాయని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, ప్రముఖుల జీవిత చరి త్రలు వంటి పుస్తకాలను కూడా చదవాలని సూచిం చారు. ప్రస్తుత పోటీ ప్రపం చంలో విద్యతో పాటు సమాజంపై అవగాహన, క్రమశిక్ష ణ, మంచి ఆలోచనా విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగా న్ని తగ్గించి పుస్తక పఠనానికి ఎక్కువ సమ యం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాల ని, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని పిలు పునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తా రని, విద్యార్థులు ఉన్నత లక్ష్యా లను సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురా వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు. కార్యదర్శులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌లో ఘనంగా 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) పుస్తక పఠనంతోనే విజ్ఞానం లభిస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినో త్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల న ర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఏఐ, డిజిటల్ మాధ్యమాలు అందుబా టులోకి వచ్చినప్పటికీ పుస్త క పఠనం ద్వారా లభించే విజ్ఞానం, ఏకాగ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మరిన్ని ఏ సీ లు ఏర్పాటు చేస్తామని, ఇతర మండలాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు మ ధ్యాహ్న భోజన సదుపాయం కల్పించేలా కృషి చేస్తా మని తెలిపారు. జీపీఓ, డీ ఎస్సీ పోస్టుల భర్తీ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ చిత్రు మాట్లాడుతూ గ్రంథా లయంలో కల్పించిన ఆధు నిక సదుపాయాలను విద్యా ర్థులు సద్వినియోగం చేసు కుని ఉన్నత లక్ష్యాలను సా ధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అ నూష మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఏ కాగ్రత పెరుగుతాయని, విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాల ని కోరారు.చైర్మన్ డాక్టర్ మల్లె పూల నర్సయ్య మాట్లాడు తూ, జిల్లాలోని గ్రంథాల యాలను ఆధునిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తు న్నామని, 12 మండల గ్రం థాలయాల పునరుద్ధరణతో పాటు ఏసీలు, కూలర్లు, ఫ ర్నిచర్ ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 12 శాఖా గ్రం థాలయాలు, 13 పౌర పఠన మందిరాల ద్వారా సేవలు అందిస్తున్నామని,1,36,680 పుస్త కాలు, 16,581 మంది సభ్యులు ఉన్నారని కార్య దర్శి వివరించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వ హించే వారోత్సవాల్లో భా గంగా పుస్తక ప్రదర్శన, వ్యా సరచన, ఉపన్యాస పోటీ లు, కవి సమ్మేళనం, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 20న ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రకాష్, శ్రీ కాంత్, భండారి పోచన్న, జోగు రవి, గ్రంథాలయ సిబ్బం ది, విద్యార్థులు, పాఠకులు, మీడియా ప్రతినిధులు పా ల్గొన్నారు.

పంచాయతీ భవనానికి 'అటవీ' అడ్డంకి!



--పీచర సర్వే నంబర్ 7 భూమిపై తేలని పంచాయితీ

-- స్థలాన్ని పరిశీలించిన సిరిచెల్మ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్

--రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ సర్వేతోనే స్పష్టత అని గ్రామస్థుల డిమాండ్

నేరడిగొండ, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): గ్రామ పాలనకు కేంద్రమైన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అటవీ శాఖ అభ్యంతరాలు అడ్డంకిగా మారాయి. నేరడిగొండ మండలం లోని పీచర గ్రామంలో పంచాయతీ భవనం కోసం కేటాయించిన స్థలంపై ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం తెలపడంతో నిర్మాణ పనుల్లో సందిగ్ధత నెలకొంది.

క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన:

గ్రామంలోని సర్వే నంబర్ 7లో పంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించారు. అయితే, ఈ భూమి అటవీ శాఖ పరిధిలోకి వస్తుందంటూ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం సిరిచెల్మ కేటీఆర్ రేంజ్ అటవీ శాఖ అధికారి కారం శ్రీనివాస్ పీచర గ్రామాన్ని సందర్శించి, ప్రతిపాదిత స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రికార్డుల ప్రకారం అది అటవీ భూమి అని ఆయన పేర్కొనడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది.

సంయుక్త సర్వేతోనే పరిష్కారం:

భవన నిర్మాణానికి ఆటంకాలు ఎదురవడంపై గ్రామ సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్, గ్రామ పెద్దలు రేంజ్ అధికారితో చర్చించారు. పంచాయతీకి సొంత భవనం లేక పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 7లోని భూమి రెవెన్యూ శాఖదా లేక అటవీ శాఖదా అనే విషయంపై ఇరు శాఖల అధికారులు తక్షణమే జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని, పంచాయతీ భవన నిర్మాణానికి సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణే లక్ష్యంగా కడ్తాల్ బైపాస్ బ్రిడ్జి కింద నాకాబంది నిర్వహించిన సి ఐ ఎస్ ఐ.



సోన్, నవంబర్14(ప్రజా జ్యోతి): మండలంలోని కడ్తాల్ బైపాస్ బ్రిడ్జి కింద శనివారం రోజున పోలీసులు విస్తృత నాకాబంది నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సిఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై గోపి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ మార్గంలో వెళ్తున్న ప్రతి ఒక్క వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు, నెంబర్ ప్లేట్లు లేని బైకులు, మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనదారులకు జరిమానాలు విధించడం జరిగింది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అన్ని రకాల వాహన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, ఈ సందర్భంగా అధికారులు వాహనదారులకు సూచించారు. అసాంఘిక శక్తుల కదలికలపై ఎప్పుడు నిఘా ఉంటుందని ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పోలీసులు స్పష్టం చేశారు. ఈ తనిఖీ లో భాగంగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ టీచర్‌ను నియమించండి..

చదువుకు ఆటంకం కలుగుతోంది.

సర్పంచ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన విద్యార్థులు



సోన్, నవంబర్14(ప్రజా జ్యోతి): మండలంలోని కడ్తాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థులు కోరారు. ఈ మేరకు శనివారం గ్రామ సర్పంచ్ గుర్రం రామును గ్రామపంచా యతీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు కమలాకర్ ఏడాదిన్నర క్రితం పదవీ విరమణ పొందారని, అప్పటి నుంచి ఆ పోస్టును భర్తీ చేయలేదని విద్యార్థులు తెలిపారు. దీంతో సాంఘిక శాస్త్రం పాఠాలు సక్రమంగా సాగడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీఈఓ దృష్టికి తీసుకెళ్లగా, బీరవెల్లి పాఠశాల నుంచి పదో తరగతి విద్యార్థులకు సిలబస్ బోధించేందుకు నెల రోజుల పాటు ఉపాధ్యాయుడిని పంపే ఏర్పాటు చేస్తామని చెబుతున్నట్లు వివరించారు. ఏడాదిన్నరగా ఉపాధ్యాయుడు లేక ఇబ్బందులు పడుతుంటే కేవలం నెల రోజుల పాటు బోధిస్తే సిలబస్ ఎలా పూర్తవుతుందని, పాఠాలు పూర్తిస్థాయిలో ఎలా అర్థమవుతాయని విద్యార్థులు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిప్యూటేషన్‌పై సోషల్ టీచర్‌ను వెంటనే కేటాయించాలని కోరారు.

వైభవంగా శ్రీ గోదా కృష్ణ మందిర ప్రథమ వార్షికోత్సవం







శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి కరకమలములచే ప్రారంభించబడిన కేంద్రం

ఆధ్యాత్మిక శోభతో అలరించిన వార్షికోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 14 ,(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్య పురుషులు, గురువర్యులు శ్రీమాన్ శ్రీ ఉ.వే. వీరవల్లి కుమార శ్రీనివాస రాఘవాచార్యుల మంగళాశాసన ములతో, శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి కరకమలములచే గత సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పంచమి యుక్త మూల నక్షత్ర పర్వదినాన ప్రతిష్ఠాపనోత్సవం జరిగిన శ్రీ గోదా కృష్ణ మందిర ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చిన్న జీయర్ స్వామి శిష్యులు వేదపండితులు సీ,హెచ్ విశ్వనాథ్ ఆచార్యులు , కోరుట్లకు చెందిన శ్రీ వేణుగోపాల స్వామి అర్చకులు సేనాపతి కృష్ణచంద్ర ఆచార్యుల వేదమంత్రాలతో స్వామి వారికి మొదటగా విశ్వక్సేనారాధన ,వాసుదేవ పుణ్యాహవాచనము ,స్వామి వారికి నవ కళశస్నపనము ,గోదా రంగనాథ సహిత శ్రీ నివాస కళ్యాణము మహానివేధన ,హారతి ,మంగళాశాసనము ,శాత్తుమరై ,తీర్థగోష్టి ,భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల ప్రత్యేక పూజలు, అర్చనలు, కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ప్రధానార్చకులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు మాట్లాడుతూ శ్రీ గోదాదేవి, శ్రీకృష్ణ పరమాత్మల దివ్య వైభవాన్ని వివరించారు. గోదాదేవి సాక్షాత్తు భూదేవి అంశగా అవతరించి, శ్రీమన్నారాయణునిపై అపారమైన భక్తిప్రపత్తులను చాటిన పరమ భాగవతోత్తమురాలని పేర్కొన్నారు. ఆమె రచించిన తిరుప్పావై పాశురాలు భక్తులకు భగవదనుగ్రహాన్ని, ఆధ్యాత్మిక చింతనను ప్రసాదించే అమూల్యమైన భక్తి సాహిత్యమని తెలిపారు. గోదాదేవి భక్తి తత్వం, శ్రీకృష్ణ పరమాత్మ లీలలు ప్రతి ఒక్కరికీ భక్తిమార్గంలో స్ఫూర్తినిస్తాయని వివరించారు.

భక్తుల సహకారంతో ఏడాది కాలంగా విశేష ఉత్సవాలు

శ్రీ గోదా కృష్ణ మందిర ప్రతిష్ఠాపన జరిగిన నాటి నుంచి గోదా గోష్టి సభ్యులు, భక్తుల సహాయ సహకారాలతో ఆలయంలో అనేక ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని వెంకటరమణాచార్యులు తెలిపారు. పర్వదినాలు, విశేష తిథులు, ఆచార్యుల తిరునక్షత్ర మహోత్సవాలు, భగవన్నామ సంకీర్తనలు, దివ్యప్రబంధ పారాయణాలు తదితర కార్యక్రమాల ద్వారా ఆలయాన్ని భక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. భక్తులందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి స్వామివారి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఎంతో ఆనందదాయకమన్నారు.

భవిష్యత్తులోనూ శ్రీ వైష్ణవ సంప్రదాయ కార్యక్రమాలు

రాబోయే రోజుల్లో కూడా శ్రీ వైష్ణవ సంప్రదాయానికి అనుగుణంగా ఆచార్యుల తిరునక్షత్ర మహోత్సవాలు, ధనుర్మాస విశేష పూజలు, తిరుప్పావై పారాయణం, దివ్యప్రబంధ సేవాకాలం తదితర కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ధనుర్మాసంలో గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాల పారాయణం ద్వారా భక్తులకు ఆండాళ్ అమ్మవారి భక్తి వైభవాన్ని పరిచయం చేయడంతో పాటు, భావితరాలకు సనాతన ధర్మం, శ్రీ వైష్ణవ సంప్రదాయ విశిష్టతను అందించడమే తమ లక్ష్యమని వివరించారు. ఆలయం కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా భక్తి, ఆధ్యాత్మిక చింతన, సంప్రదాయ పరిరక్షణకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ దంపతులు ,మున్సిపల్ సిబ్బంది ,గోదాగోష్టి సభ్యులు కొత్తపల్లి సురేష్ కుమార్ ,ప్రకాష్ సిందు ,గోలి మాదవి ,గీత ,కొండాడి అరుణ ,సంద్య కిరణ్ కుమార్ ,మమత ,వాణి , మరియు నిర్మల్ జిల్లా వికాసతరంగిణి అధ్యక్షులు దాస్యం విజయకుమార్ -- సునీత దంపతులు,చిన్న జీయర్ స్వామి శిష్యులు వేదపండితులు విశ్వనాథ్ ఆచార్యులు , కోరుట్లకు చెందిన శ్రీ వేణుగోపాల స్వామి అర్చకులు సేనాపతి కృష్ణచంద్ర ఆచార్యులు, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పాల్గొని శ్రీ గోదా కృష్ణుల కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు.

అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాగొంతుకను నొక్కలేరు

భారత్ సమ్మిట్‌పై ప్రశ్నించినందుకే గృహనిర్బంధమా?

రూ.27 కోట్ల ఖర్చుపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. భారత్ సమ్మిట్‌కు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, తాను కార్యక్రమానికి వెళ్లకుండా చెన్నూరు సీఐ బన్సీలాల్ నేతృత్వంలోని పోలీసులు గృహనిర్బంధం చేశారని ఆరోపించారు. అరెస్టులు, గృహనిర్బంధాలతో ప్రజాభిప్రాయాన్ని అణచివేయలేరని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది భారత్ సమ్మిట్ నిర్వహణకు రూ.27 కోట్లు ఖర్చు చేశారని, ఆ నిధులతో ఎవరికి ప్రయోజనం చేకూరిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సమ్మిట్‌లో పాల్గొన్న అంతర్జాతీయ సంస్థలు, ప్రతినిధులపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలకు సమ్మిట్‌లో భాగస్వామ్యం కల్పించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ఆయా సంస్థల ప్రమేయంతో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. దేశంలోనూ రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు ఇలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటారని హెచ్చరించారు.వెంకటేశ్వర్ గౌడ్‌కు సంఘీభావం తెలిపిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి గర్రెపల్లి వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, మాణిక, రైతు శంకర్, చెన్నూరు రూరల్ అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్, నాయకులు వెంకట్, సాటారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.



బాల్య వివాహ రహిత గ్రామంగా మల్లాపూర్ తీర్మానం


బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ..
విద్య, ఆరోగ్యం, పాఠశాల మౌలిక వసతులపై సమగ్ర చర్చ

ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 14(ప్రజా జ్యోతి)బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంద్రవెల్లి మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సభలో గ్రామ పరిధిలోని పిల్లల ఆరోగ్యం, నాణ్యమైన విద్య మరియు వారి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్థానిక పాఠశాలలో కల్పించాల్సిన మౌలిక వసతులపై సభ్యులు, గ్రామస్తులు విస్తృతంగా చర్చించారు.?ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని నిర్ణయిస్తూ, మల్లాపూర్‌ను 'బాల్య వివాహ రహిత గ్రామంగా' తీర్చిదిద్దుతామని సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు.బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు . ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనక అనసూయ బాయి -దుందేరావు ,ఉప సర్పంచ్ గోతి గోపీచంద్,



పంచాయతీ కార్యదర్శి కవీందర్, వార్డు సభ్యులు, నాయకులు అరుణ్ పటేల్, పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట్‌తో పాటు గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం'





టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడు ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శి అలుగువెల్లి రమేశ్‌రెడ్డి

మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడు ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శి అలుగువెల్లి రమేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ ఎన్నికల్లో సభ్యులు రహస్య బ్యాలెట్ పద్ధతిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన పోలింగ్ అనంతరం రాత్రి 12 గంటల సమయంలో ఎన్నికల ఫలితాలను ప్రకటించారు.హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఆకుల రాజు, ప్రధాన కార్యదర్శిగా అలుగువెల్లి రమేశ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిట్ట రవీందర్, బోనగిరి కుమారస్వామి, మద్దెల సంజీవ్, కోశాధికారిగా నేరేళ్ల రమేష్, సంయుక్త కార్యదర్శులుగా బచ్చల సుభాష్, మేడ మురళీధర్, సాదుల ఉదయ్‌కుమార్, వొజ్జల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా అర్షనపల్లి రాజేష్, ఆవుల శ్రీధర్, భూపతి రవి, దండబోయిన భాస్కర్, దొంతమల్ల రాజన్న, జానపట్ల శ్రీధర్, మల్యాల సంతోష్‌కుమార్, మంతెన సమ్మయ్య, ఓరుగంటి సత్యనారాయణ, కాదాసీ శ్రీధర్, కారుకూరి సదానందం, కొత్త కిరణ్‌కుమార్, కె. నారాయణరెడ్డి, సీహెచ్ జనార్దన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు, అక్రిడిటేషన్లు, బస్సు, రైల్వే పాసులు, బీమా సౌకర్యం కల్పించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.ఎన్నికల అధికారులుగా రాష్ట్ర నాయకులు ఎలగందుల రవీందర్, గాండ్ల శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్. ప్రకాశ్‌రెడ్డి, ఐజేయూ సభ్యుడు కేశెట్టి వంశీకృష్ణ, స్టాఫ్ రిపోర్టర్లు డేగ సత్యం, చౌదరి సురేష్, సంపత్‌రెడ్డి, చొక్కారపు శ్రీనివాస్, చంద్రశేఖర్, లక్కాకుల శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, మట్టె రవీందర్, కాచం సతీష్, రవి రాజు, ఎర్రం ప్రభాకర్‌తో పాటు పలువురు సీనియర్ పాత్రికేయులు, వివిధ మండలాలకు చెందిన 200 మందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు ఇతర కమిటీ సభ్యులకు మంచిర్యాల జిల్లా, పట్టణ జర్నలిస్టులు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

ఘనంగా నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 14 ,(ప్రజాజ్యోతి)నిర్మల్ పట్టణంలోని ఎఫ్ఎసిఎస్ ఫంక్షన్ హాలులో లబ్ధిదారులకు మంజూరైన నూతన చేయూత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి లు పలువురు లబ్ధిదారులకు నూతన పింఛను మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, నూతన పింఛన్ల ద్వారా పేదలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ఆర్థికంగా స్వాంతన చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్‌లు, లబ్ధిదారులు, ఇతర అధికారులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన ఆదిలాబాద్ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్. ఆడే క్రాంతికుమార్
జిల్లాలో సేవా కార్యక్రమాలపై చర్చ..
ఆదిలాబాద్ పర్యటనకు గవర్నర్‌కు ఆహ్వానం



ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను ఆదిలాబాద్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆడే క్రాంతికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో జరిగిన ఈ భేటీలో రెడ్‌క్రాస్ రాష్ట్ర నిర్వహణ కమిటీ సభ్యుడు నిమ్మల రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కళా వైభవానికి ప్రతీకగా నిలిచే ప్రసిద్ధ నిర్మల్ చిత్రకళతో రూపొందించిన జ్ఞాపికను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను గవర్నర్‌కు వివరించారు. సంస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, భవిష్యత్తులో అమలు చేయనున్న కార్యాచరణపై చర్చించారు. ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించే దిశగా సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాను సందర్శించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను డాక్టర్ ఆడే క్రాంతికుమార్ ఆహ్వానించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన గవర్నర్ తప్పకుండా ఆదిలాబాద్ జిల్లాకు వస్తానని హామీ ఇచ్చారు. గవర్నర్ పర్యటనతో జిల్లాలో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కన్నెపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం



కన్నెపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): నెహ్రూ జయంతిని పురస్కరించుకుని కన్నెపల్లి గ్రామపంచాయతీలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుంచు నాగేష్, ఉప సర్పంచ్ ముత్తె శంకరయ్య, వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు. 'నేటి బాలురే రేపటి పౌరులు' అని వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పిల్లలకు స్వీట్లు పంచి, కేక్ కట్ చేసి బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

పశువుల నీటి తొట్టి నిర్మాణం



బోథ్, నవంబర్ 13(ప్రజాజ్యోతి) బోథ్ మండలం లోని మర్లపెల్లి గ్రామపంచాయతీ పరిధిలో వీబి జీ రామ్ జి పథకంలో భాగంగా పశువుల కోసం నీటి తొట్టి నిర్మాణం చేపట్టినట్లుగా ఉప సర్పంచ్ తలంపుల రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి పశువులకు తాగునీటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా నీటి తొట్టి నిర్మాణం తో కొంతవరకు పశువులకు దాహార్తిని తీర్చవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాజ్మిన్,ఈసీ మధు,టీఏ చంద్రశేఖర్,ఎఫ్ ఎ పోతన్న తదితరులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు చిరస్మరణీయం

-బోథ్ కాంగ్రెస్ శ్రేణులు



బోథ్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బోథ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నెహ్రూ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు విద్య, విజ్ఞాన, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఆయన బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో నెహ్రూ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఆయన ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాద స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మె మహేందర్, బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు నరసింహ దాస్, పీఏసి సభ్యులు మహమ్మద్, మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ అలీం, రహీముద్దీన్, వార్డు సభ్యులు షేక్ షకీర్, సన్నీ రెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో ఉచిత షుగర్ టెస్టులు.. అవగాహన సదస్సు



దండేపల్లి, నవంబర్ 14(ప్రజాజ్యోతి): ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం దండేపల్లి బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది గ్రామ ప్రజలకు షుగర్ టెస్టులు చేయగా, అందులో 10 మందికి మధుమేహం ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు బొలిశెట్టి రాజన్న, సెక్రటరీ కర్నె నరేందర్, కోశాధికారి పోలంపల్లి రామరాజు, మాజీ అధ్యక్షుడు కొండు జనార్దన్, సభ్యులు ముత్తినేని రమేష్, ఎనగందుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో కొనసాగుతున్న బొగ్గు నాణ్యత వారోత్సవాలు

నాణ్యమైన బొగ్గు సరఫరాలో శ్రీరాంపూర్ ముందంజలో ఉండాలి

జీఎం వీరభద్రరావు



మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న బొగ్గు నాణ్యత వారోత్సవాలు శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గనిలో బొగ్గు నాణ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రీజియన్ జనరల్ మేనేజర్ (క్వాలిటీ) వీరభద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు నాణ్యత విషయంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే ముందు వరుసలో నిలుస్తోందని పేర్కొన్నారు. ఇదే నాణ్యత ప్రమాణాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. వినియోగదారులతో చేసుకున్న ఒప్పందాల మేరకు నిర్దేశిత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాణ్యత లేని బొగ్గును సరఫరా చేస్తే వినియోగదారులు తిరస్కరించి వెనక్కి పంపడంతో పాటు సంస్థ పెనాల్టీలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు అధికారులు, కార్మికులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ. శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా క్వాలిటీ ఇన్‌చార్జి శ్రీధర్‌రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

లఖంపూర్-జి లో బాలల దినోత్సవ సంబరాలు!



నేరడిగొండ, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):మండలంలోని లఖంపూర్-జి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిడమకి సుజాత గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత గంగాధర్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఉజ్వల భవిష్యత్తుకు విద్య పునాది అని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపాలని, అక్కడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులకు సర్పంచ్ స్వయంగా చాక్లెట్లు, మిఠాయిలు పంచిపెట్టి వారిలో ఆనందం నింపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మాడవి గోదావరి, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గూడెంగుట్టకు భారీగా తరలి వచ్చిన భక్తులు



దండేపల్లి, నవంబర్ 14(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో శనివారం కార్తీక శుద్ధ పంచమి సందర్భంగా వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయంలో 488 మంది దంపతులు స్వామివారి వ్రతాన్ని ఆచరించారు. భక్తుల సౌకర్యార్థంలడ్డు, పులిహోర ప్రసాదాలు, క్యూలైన్లు, తాగునీటి వసతి, వాహనాల నియంత్రణ ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవస్థాన ఈవో సంకటల శ్రీనివాస్ తెలిపారు.

ఫుడ్ ఫెస్టివల్



బోథ్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మండలంలోని యు టర్న్ పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల వంటకాలను ఎగ్జిబిషన్ గా ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అల్లం సాయి కృష్ణ, ఉపాధ్యాయులు గురుమూర్తి, రవితేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తుకు విద్యే పునాది
బాల్య వివాహాలను అరికట్టాలి

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
సర్పంచ్ మోతె లక్ష్మి-గోపాల్

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): కోటపల్లి మండలం అన్నారం గ్రామపంచాయతీలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతె లక్ష్మి-గోపాల్ మాట్లాడుతూ.. ప్రతి చిన్నారి కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు ఆటపాటల్లోనూ ప్రతిభ కనబరుస్తూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. బాల్య వివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని, చిన్నారులందరికీ మంచి విద్య, ఉజ్వల భవిష్యత్తు అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.పిల్లల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక మంచి నిర్ణయాలు తీసుకుంటూ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని,



తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ మోతె లక్ష్మి-గోపాల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు కుంభం ఇంద్రసేనారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఘనంగా
బాలల దినోత్సవం.. బాల సభ నిర్వహణ





చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోటపల్లి మండలంలోని మోడల్ స్కూల్‌లో బాల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, పిల్లల భవిష్యత్తు వంటి అంశాలపై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోటపల్లి గ్రామ సర్పంచ్ ఆలూరి సంపత్, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలు విద్యలో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. బాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్, వీఓ అధ్యక్షురాలు సాయిష్మ, అంగన్‌వాడీ టీచర్ రాజమణి, వార్డెన్ స్వరూప, వార్డు సభ్యుడు బి. మల్లయ్య, సీఏ మహేశ్వరి, రాజమణి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సక్కపేట శ్రీ హనుమాన్ ఆలయంలో
నీటి సౌకర్యం ప్రారంభం

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): సుందరశాల గ్రామపంచాయతీ పరిధిలోని నర్సక్కపేట శ్రీ హనుమాన్ ఆలయంలో భక్తుల చిరకాల నీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోరు ద్వారా నీటి సౌకర్యాన్ని శనివారం ప్రారంభించారు.భక్తుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయానికి బోరు మంజూరు చేశారు. ఇందులో భాగంగా గత జూన్ నెలలో సుమారు 400 అడుగుల లోతుతో బోరు వేశారు. అనంతరం గ్రామపంచాయతీ నిధులతో నూతన మోటార్‌ను కొనుగోలు చేసి నీటి సరఫరా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండా మంజుల రామ్ గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ కస్తూరి వినోద్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.ఆలయంలో నీటి సౌకర్యం కల్పించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి గ్రామపంచాయతీ పాలకవర్గం, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అర్హులకు చేయూత..
సంక్షేమానికి భరోసా!



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని గ్రామ సర్పంచ్ కుమురం పవన్ కుమార్ గూర్నులే విట్టల్ అన్నారు. జంబుల్‌ధరి గ్రామ పంచాయతీలో చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పింఛన్లు అందక వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ఉపసర్పంచ్ గూర్నులే విట్టల్ వివరించారు. గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గూర్నులే నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎండీ జహుర్ అహ్మద్, పింఛన్ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ
నల్లగొండ సభకు రైతులు కదలిరావాలి
రైతుల హక్కుల సాధనకు ఐక్య పోరాటం అవసరం: దుర్గం దినకర్



ఆసిఫాబాద్ నవంబర్ 14 ప్రజా జ్యోతి అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించే భారీ ప్రదర్శన, బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కిసాన్ సభ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం దినకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు గిట్టుబాటు ధరలు లేక, పెట్టుబడి ఖర్చులు పెరగడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంతో పాటు సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతుల హక్కుల సాధన కోసం పోరాటాలను బలోపేతం చేయడమే జాతీయ మహాసభల లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిసెల కార్తీక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్, టీఏజీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు సామాజిక స్పృహ తోడైతే.. అదే ‘అవతార్--2026’

ఎథిక్ అకాడమీలో చిన్నారుల దినోత్సవ వేడుకలు..

వినూత్న ఇతివృత్త ఆధారిత వేషధారణ పోటీ ప్రత్యేక ఆకర్షణ

మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి): చిన్నారుల్లోని ఊహాశక్తి సృజనాత్మకతను వెలికితీస్తూ సమాజం పట్ల అవగాహన, బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో ఉన్న ఎథిక్ అకాడమీ -- ది ఎలిమెంటరీ స్కూల్‌లో చిన్నారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ‘అవతార్--2026’ పేరుతో నిర్వహించిన వినూత్న ఇతివృత్త ఆధారిత వేషధారణ పోటీ అందరినీ ఆకట్టుకుంది. సాధారణ వేషధారణ పోటీలకు భిన్నంగా, కేవలం ఆకర్షణీయమైన దుస్తులతో ప్రదర్శన ఇవ్వడమే కాకుండా, ప్రతి చిన్నారి ఒక సామాజిక సందేశాన్ని అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, ప్రకృతి వనరుల సంరక్షణ, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయ గౌరవం, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి విభిన్న అంశాలను తమ వేషధారణలు, ప్రదర్శనల ద్వారా చిన్నారులు ప్రతిబింబించారు. సమకాలీన సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, పిల్లలపై సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం, ప్రకృతి--సాంకేతికత మధ్య సమతుల్యత వంటి ఆలోచనాత్మక అంశాలు కూడా ప్రత్యేకంగా నిలిచాయి. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న ఇతివృత్తం వెనుక ఉన్న ఉద్దేశాన్ని అర్థం చేసుకుని, దాని ప్రాధాన్యతను ఇతరులకు వివరించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమంలోని ప్రత్యేకత. దీంతో ఈ పోటీ వినోదానికే పరిమితం కాకుండా విజ్ఞానం, అవగాహన, మంచి విలువలను పెంపొందించే వేదికగా మారింది. ఈ వేడుకలో తల్లిదండ్రుల భాగస్వామ్యం విశేషంగా నిలిచింది. మార్కెట్‌లో సిద్ధంగా లభించే దుస్తులను కొనుగోలు చేయకుండా, పిల్లలు



ఎంచుకున్న ఇతివృత్తానికి అనుగుణంగా ఇంటి వద్దనే దుస్తులను రూపొందించాలని పాఠశాల ప్రోత్సహించింది. దీంతో తల్లిదండ్రులు, పిల్లలు కలిసి ఆలోచించి, ప్రణాళిక రూపొందించి, స్వయంగా దుస్తులను సిద్ధం చేయడం ద్వారా కుటుంబ సభ్యులందరికీ ఈ కార్యక్రమం ఒక సృజనాత్మక అనుభవంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలకే పరిమితం కాకూడదని అన్నారు. పిల్లల్లో స్వతంత్ర ఆలోచన, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచే అవకాశాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రుల ను అభినందిస్తూ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. చిన్నారుల్లో సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, సాంస్కృతిక అవగాహన, సామాజిక స్పృహను పెంపొందించడమే లక్ష్యంగా ఎథిక్ అకాడమీ



చేపట్టిన విద్యా కార్యక్రమాలకు ‘అవతార్--2026’ మరో నిదర్శనం గా నిలిచింది. చిన్నారుల ప్రతిభకు, తల్లిదండ్రుల సృజనాత్మక సహకారానికి అద్దం పట్టిన ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య ముగిసింది. ప్రతి చిన్నారిలోనూ ఒక ప్రత్యేక ప్రతిభ, వినూత్న ఆలోచన, సమాజానికి అందించగల సందేశం ఉంటుందని ‘అవతార్--2026’ కార్యక్రమం చాటిచెప్పింది.

ఖానాపూర్ ప్రైవేట్ రికగ్నేషన్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ఖానాపూర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ లో గల వివిధ ప్రైవేట్ రికగ్నేషన్ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ అవార్డులు అందుకున్నారు విజేత పాఠశాల కు చెందిన నలుగురు ఉపాధ్యాయులు గురు శ్రేష్ఠ అవార్డును అందుకున్నారు. అలాగే పట్టణంలోని కృష్ణవేణి లిటిల్ ఫ్లవర్ కేరళ నిషా ఇషాన్ విశ్వశాంతి తదితర పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు నిర్మల్ పట్టణం లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్తాయి గురు శ్రేష్ఠ అవార్డు కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగావివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లోనూ విద్యార్థులకు ఉత్తమవైద్యను అందించాలని పార్లమెంటు సభ్యులు నగేష్ తో పాటు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జుపటేల్ అన్నారు అనంతరం అవార్డు పొందినఉపాద్యయులు



మాట్లాడుతూ పాఠశాలలో తమ వంతుగా విధులను నిర్వర్తించినందుకు కాను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, జిల్లా, మండల ట్రస్మ మా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇందులో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ కావ్య, ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు శేఖర్ రావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన



కార్యదర్శి పడాల ప్రభాకర్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదిరె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మనోహర స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల పట్టివేత మద్యం స్వాధీనం

సిర్పూర్(టి) సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేష్



నవంబర్14,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలం లోని కర్జపల్లి లో అక్రమంగా మద్యం విగ్రహిస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుకొని మద్యం స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ (టి) మండలంలోని కర్జపల్లి గ్రామంలో ఎటువంటి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేక అనుమతి లేకుండా అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు కిరాణా దుకాణాల యజమానులైన కర్జేపల్లి గ్రామానికి చెందిన దుర్గం నవీన్, తండ్రి దుర్గం పోచం(28) అదేవిధంగా అవుల రమేష్, తండ్రి అవుల నరసయ్య (29)లు,ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేదా లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నందున సదరు ఇద్దరు వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఎవరైనా ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా వారిపై చట్టప్రకారం కఠిన చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు.అక్రమ మద్యం విక్రయాల సమాచారం ఉంటే వెంటనే నేరుగా సిర్పూర్ (టి)పోలీసులకు తెలియజేయాలని ఎస్సై వెంకటేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారతదేశ ఆధునిక నిర్మాణానికి పునాదులు వేసిన మహానేత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

మాజీ పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా భారతరత్న పండిట్ జవహ ర్లాల్ నెహ్రూ జయంతి వే డుకలు



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారతర త్న, భారతదేశ తొలి ప్రధాన మంత్రి, స్వర్గీయ పండిట్ జ వహర్‌లాల్ నెహ్రూజయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సు జాత, అదిలాబాద్ మార్కె ట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డీసీసీ సాజిద్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి, మా జీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భో జ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ లతో కలిసి మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలా బాద్ లోని విజయ డైరీ పక్కన ఉన్న విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌ను సందర్శించి, అ క్కడి చిన్నారులతో కలిసి వే డుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గంద్రత్ సుజాత మాట్లాడు తూ భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కేవలం స్వాతం త్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అ నంతరం దేశ నిర్మాణానికి ది శానిర్దేశం చేసిన దార్శనిక నాయకుడని కొనియాడా రు. ఎన్నో సవాళ్లతో స్వాతం త్ర్యం పొందిన భారతదేశా న్ని అభివృద్ధి పథంలో నడి పించేందుకు ఆయన పటిష్ట మైన పునాదులు వేశారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవ స్థను బలోపేతం చేయడాని కి ప్రణాళికాబద్ధమైన అభి వృద్ధికి శ్రీకారం చుట్టి, 1950 లో ప్రణాళికా సంఘం ఏర్పాటులో కీలక పాత్ర పోషించా రని పేర్కొన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగం, వి ద్యుత్, ఉక్కు, భారీ పరిశ్ర మలు, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రాధాన్యత ని స్తూ దేశ ఆర్థిక స్వావలంబ నకు కృషి చేశారని వివరించారు. అదేవిధంగా ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వైద్య పరిశోధన రంగాల అభి వృద్ధికి విశేష ప్రాధాన్యత నిచ్చారని, ఐఐటీలు, ఐఐఎం లు, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠా త్మక విద్యా, వైద్య సంస్థల ఏర్పాటుకు ఆయ న నాయ కత్వంలోని ప్రభుత్వం ప్రో త్సాహం అందించిందని తెలిపా రు. శాస్త్రసాంకేతిక రంగాల్లో భారతదేశం స్వయం సమృద్ధి సాధించా లనే లక్ష్యంతో పరిశోధనా సంస్థలు, జాతీయ ప్రయోగశాలల అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపే తం లౌకికవా దం,సామాజిక సమానత్వం, మహిళల హక్కులు, అణ గారిన వర్గాల అభ్యున్నతికి నెహ్రూ అందించిన సేవలు చిరస్మరణీ యమని పేర్కొ న్నారు. నేటి ఆధునిక భార తదేశ అభివృద్ధిలో ఆయన వేసిన పునాదులు ఎంతో కీ లకమైనవని అన్నారు. ము ఖ్యంగా పిల్లలే దేశ భవిష్య త్తు అని విశ్వసించిననెహ్రూ కి చిన్నారులంటే ఎంతో ప్రే మ అని, ఆయన జన్మదిన మైన నవంబర్ 14ను బాల ల దినోత్సవంగా జరుపుకుం టున్నామని తెలిపారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పిం చినప్పుడే బలమైన భారత దేశాన్ని నిర్మించగలమని అన్నారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ స్పెషల్ స్కూల్‌లోని చిన్నారులతో బాలల దినోత్స వాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రత్యేక అవ సరాలు కలిగిన పిల్లలకు ప్రేమ, ప్రోత్సాహం, విద్య అందించి వారి భవిష్యత్తుకు ప్ర తి ఒక్కరూ అండగా నిలవాలని గంద్రత్ సుజాత పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా, ఆదిలాబా ద్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అన్న పూర్ణ, జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ మీర్జా ఇమ్రాన్ బేగ్, జిల్లా కాంగ్రె స్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి, మావాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ లు అ క్తర్ అలీ, మందాకిని, ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్, సేవాద ళ్ ఆఫ్సర్, పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వార్డ్ ప్రె సిడెంట్ లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయ కులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి భూమిపూజ



నేరడిగొండ నవంబర్ 14(ప్రజాజ్యోతి): వర్షపు నీటి సంరక్షణే ధ్యేయంగా నేరడిగొండ మండల కేంద్రంలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు అంకురార్పణ జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి రమేష్, సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాన నీటిని వృథాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకిస్తే భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, ఎంపీడీఓ సాగర్ రెడ్డి, ఎంపీఓ జీవన్ రెడ్డి, ఏపీఓ వసంత్, పంచా యతీ కార్యదర్శి అరుణ్, టీఏ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు ఇచ్చినహా మీలను వెంటనే అమలు చే యాలి

లేనిపోని హామీలతో ఆశలు చూపించి ఆటో కార్మికులను మోసం చేయొద్దు

టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అమ లు చేయకుండా కొత్త కొత్త హామీలతో ఆటో కార్మికులను ఆశలకు గురిచేసి ఆగం చేయడం సరైన పద్ధతి కాదని ట్రేడ్ యూనియన్ సెంట్ర ల్ ఆఫ్ ఇండియా (టియుసి ఐ) ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ డి మాండ్ చేశారు.ఆటో కార్మి కులకు ఆటో కాలనీ, సంక్షే మ బోర్డు, ఆర్థిక సహాయం, ప్రమాద బీమా, ఇతర సంక్షే మ పథకాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటి కీ పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వం విడుదల చేసే జీవోలు ఆటో కార్మికులందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప కొంత మందికే పరిమితమయ్యే విధంగా ఉండకూడదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయ కుండా ఆటో కార్మి కులకు ఇ చ్చిన హామీలన్నింటినీ అమ లు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మి కులను ఐక్యం చేసి హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సింగరేణిలో 16 మంది అధికారుల బదిలీలు

వివిధ ఏరియాలు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, విభాగాలకు స్థానచలనం..

ఈ నెల 21లోపు కొత్త స్థానాల్లో చేరాలని ఆదేశం

మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి):సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 16 మంది ఎగ్జిక్యూటివ్ అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ ఏరియాలు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, సేఫ్టీ విభాగాలు, ఇతర కీలక విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కల్పించింది. డిప్యూటీ జనరల్ మేనేజర్లు, అదనపు మేనేజర్లు, ఇతర హోదాల్లో ఉన్న అధికారుల బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తరలో తెలిపారు.కొత్తగూడెం ఏరియా సేఫ్టీ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న మోక్కపాటి వెంకటేశ్వరరావును సత్తుపల్లి జీఎంకు ఎస్ఓగా బదిలీ చేశారు. సత్తుపల్లి జీఎంకు ఎస్ఓగా ఉన్న బొల్లం శ్రీనివాసును కిష్టారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు పీవోగా నియమించారు. కిష్టారం ఓపెన్‌కాస్ట్‌లో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఏఎల్ఎస్వీ సునీల్ వర్మను జేవీఆర్ ఓపెన్‌కాస్ట్-2 పీవోగా బదిలీ చేశారు.మందమర్రి ఏరియా సేఫ్టీ విభాగంలో ఎస్ఓఎంగా పనిచేస్తున్న జి. నాగేశ్వరరావును అదే ఏరియాలోని ఎంవీటీసీకి బదిలీ చేశారు. మందమర్రి ఏరియా పీకే ఓసీలో పనిచేస్తున్న సౌరభ్ సుమన్‌కు అదే ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగించారు. భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-3లో పనిచేస్తున్న రాంబాబు దబగాలను అదే ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా నియమించారు. మందమర్రి ఏరియా ఎస్కే ఇంక్లైన్‌లో పనిచేస్తున్న సంజయ్ కుమార్ సిన్హాను కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఆర్జీ-1 ఏరియా జీడీకే సీఎంను (2, 2ఏ, 5)లో పనిచేస్తున్న అనిల్ గబాలేను మందమర్రి ఏరియా పీకే ఓసీ ఎస్ఓఎంగా నియమించారు. ఆర్జీ-1 ఏరియా క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న బి. బ్రహ్మాజీ రావును అదే ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఆర్జీ-3 ఏరియా ఆర్జీ ఓసీ-1లో పనిచేస్తున్న అదనపు మేనేజర్ చి. జనార్ధన్‌ను ఆర్జీ-1 ఏరియా జీడీకే సీఎంను (2, 2ఏ, 5) కొలియరీ మేనేజర్‌గా నియమించారు. అదే ఆర్జీ-3 ఏరియా ఆర్జీ ఓసీ-1లో పనిచేస్తున్న బైరి రమేష్‌ను భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-3 కొలియరీ మేనేజర్‌గా బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ఇందారం ఓసీలో పనిచేస్తున్న అదనపు మేనేజర్ లక్కాకుల మహేష్‌ను మందమర్రి ఏరియా ఎస్కే ఇంక్లైన్ కొలియరీ మేనేజర్‌గా నియమించారు. ఆర్జీ-2 ఏరియా ఆర్జీ ఓసీ-3లో పనిచేస్తున్న అదనపు మేనేజర్ సనివరపు భాస్కర్ రెడ్డిని కార్పొరేట్ కార్యాలయంలోని సీపీ అండ్ పీ విభాగానికి బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-5 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న డిప్యూటీ మేనేజర్ మల్లాది వినయ్ రెడ్డిని ఆర్జీ-3 ఏరియా ఆర్జీ ఓసీ-1కు బదిలీ చేశారు.ఆర్జీ-1 ఏరియా జీడీకే సీఎంను (2, 2ఏ, 5)లో పనిచేస్తున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ కంబం వెంకట రమణారెడ్డిని అదే ఏరియాలోని క్వాలిటీ మేనేజ్‌మెంట్ విభాగానికి బదిలీ చేశారు. శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-5 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న సీనియర్ అండర్ మేనేజర్ ఆర్. రాజేష్‌ను ఆర్జీ-3 ఏరియా ఆర్జీ ఓసీ-1కు బదిలీ చేశారు.్ననవంబర్ 21లోపు రిలీవ్ కావాలని ఆదేశం బదిలీల కారణంగా అధికారుల వేతనం, గ్రేడ్‌లో ఎలాంటి మార్పు ఉండదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బదిలీ అయిన అధికారులందరినీ నవంబర్ 21, 2026లోపు ప్రస్తుత విధుల నుంచి రిలీవ్ చేసి, కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించేలా చూడాలని ఆదేశించారు. జీఎం (పర్సనల్), ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రిక్రూట్‌మెంట్ సెల్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

మూడు బడ్జెట్లు..

అవే హామీలు.. అమలెక్కడ?..

ఆరు గ్యారంటీల వైఫల్యాలపై రాహుల్‌కు హరీశ్‌రావు ప్రశ్నలు!

హైదరాబాద్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు పొంతన లేదని ఆరోపించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ మూడేళ్లలో రూ.5 వేల కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఒక్క శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించే 'అంబేద్కర్ అభయహస్తం' పథకాన్ని ప్రకటించారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 31 శాతం వాటా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ రెండు హామీల అమలులోనూ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు. యూత్ డిక్లరేషన్‌లో భాగంగా 365 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు. కానీ ఇప్పటివరకు 10 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆశించిన ప్రయోజనం అందలేదని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల 'విద్యా భరోసా కార్డు' ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. మైనారిటీ డిక్లరేషన్‌లో భాగంగా రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. ఇలా ప్రతి వర్గానికి ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 'అబద్ధాలు.. పచ్చి అబద్ధాలు.. వాటన్నింటికీ మించి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అభయహస్తం' అంటూ కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహం అంతులేనిదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

తార్నాక : కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్, రాహుల్ గాంధీ పర్యటనకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన తనను, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. శనివారం ఉదయం ఆరు గంటల నుంచే తన నివాసం వద్ద పోలీసులు మోహరించి బయటకు వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ సమ్మిట్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే కార్యక్రమం కాదని, భారత అంతర్గత రాజకీయ అంశాలను విదేశీయులతో చర్చించేందుకే కాంగ్రెస్ ఈ సదస్సును నిర్వహిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రభుత్వంపై అంతర్జాతీయంగా తప్పుడు ప్రచారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రైతులకు రైతుబంధు, రైతుభరోసా అందడం లేదని ఆరోపించారు. హామీలపై రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ, యువమోర్చా కార్యకర్తలు నల్లజెండా లతో నిరసనలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. పోలీసుల నిర్బంధాలకు భయపడేది లేదని, హౌస్ అరెస్టులతో తమ ఉద్యమాన్ని అడ్డుకోలేరని రాంచందర్ రావు స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ నా స్కూటీ

ఎక్కడం మర్చిపోలేని అనుభూతి

హైదరాబాద్ : నగరంలో గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రతిపక్ష నేత, సీనియర్ లీడర్ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఓ అమ్మాయి స్కూటీపై ప్రయాణించారు. హైటెక్స్ ముందున్న ఇందిరాగాంధీ విగ్రహం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో తన స్కూటీపై రాహుల్ గాంధీ ప్రయాణించడం పట్ల గిగ్ వర్కర్ లలిత ఫుల్ ఖుషి అయ్యారు. "నేను ఈరోజు గిగ్ వర్కర్స్ ర్యాలీ ఉందని తెలుసుకుని ఇక్కడకు వచ్చా. నేను స్కూటీపై కూర్చున్న సమయంలో ఒకరు వచ్చి రాహుల్ గాంధీ మీ బైక్ ఎక్కుతారు అని చెప్పారు. రాహుల్ గాంధీని నా స్కూటీ మీద ఎక్కించుకుని డ్రైవ్ చేయడం మర్చిపోలేనిది. ఆయన నాతో చాలా బాగా మాట్లాడారు.

డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ ఇంద్రవెల్లిలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల,రాష్ట్ర కమిటీ చేత కరపత్ర ఆవిష్కరణ



ఇంద్రవెల్లి, నవంబర్ 14: (ప్రజా జ్యోతి) ఆదివాసి గిరిజనుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 9నచలో హైదరా బాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్న ట్లు తుడుం దెబ్బ నాయకులు తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఇంద్రవెల్లి రగల్ జెండా చైర్మన్ మెస్రం నాగ్ నాథ్ ఆధ్వ ర్యంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అ రుణ్ కుమార్, రాష్ట్ర కార్య దర్శి కాపుల నాగరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుర్క బాబురావులు డిసెంబర్ 9న తెలంగాణ రాజధాని హై దరాబాద్ నడిబొడ్డున లక్ష విల్లంబులతో నిర్వహించనున్న ఛలో హైదరాబా ద్" ఆదివాసీల భారీ బహిరంగ సభ కు సంబంధించిన కరపత్రా న్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులు, రాజ్యాంగ బద్ధమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహా సభను విజయవంతం చేయాలని, రాష్ట్ర నలుమూ లల నుంచి ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో తుడుం దెబ్బ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వ ట్టం సుభద్ర, ఆదిలా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పు ర్క చిత్రు, తుడుం దెబ్బ మండల నాయకులు,ఏఎస్ యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ బదిలీ

నూతన డైరెక్టర్ గా బలిరాం చిటికె నియామకం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 14,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఎట్టకేలకు బదిలీ అయ్యారు. గత కొన్ని రోజులుగా ఆదిలాబాద్ రిమ్స్‌లో జరుగుతున్న వరు స ఘటనల దృష్ట్యా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ బది లీ అవుతారని, బదిలీ వేటు పడుతుందనిఊహాగానాలు వెల్లువెత్తుతున్న తరుణంలో అక స్మాత్తుగా ఉన్నతాధికా రులు ఊహించిన విదంగానే జై సింగ్ రాథోడ్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చే శారు.పరిపాలనా కారణాల దృష్ట్యా, ప్రభుత్వంసంగారెడ్డి జి.ఎం.సి.కి చెందిన ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్, డాక్టర్ బలిరామ్ చికేను ఆదిలాబాద్ రిమ్స్ ఇన్చార్జ్ డైరెక్టర్‌గా నియమిస్తూ, ఆదిలాబాద్ రిమ్స్ ఇన్ చార్జ్ డైరెక్టర్ విధుల నుండి ఆదిలాబాద్ రిమ్స్ ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఆర్. జై సింగ్ ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రిమ్స్ ఇంచార్జి డైరెక్టర్ ఆదిలాబాద్, డాక్ట ర్.రాథోడ్ జై సింగ్, ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్, ఆదిలాబాద్ యొక్క ఇంచార్జ్ డైరెక్టర్ బా ధ్యతల నుండి రిలీఫ్ అయినందున, డాక్టర్. సుప్రియ, నాగర్ కర్నూల్ జిజి ఎచ్, నాగర్ కర్నూల్లోని ఇంచార్జి సూపరింటెండెంట్ గా నియ మించబడ్డారు. డా.సుప్రియ ఓబీజీ, జీఎంసీ, నాగర్ క ర్నూల్ ప్రొఫెసర్‌గా కొనసా గుతారు.ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విధుల నుండి రిలీవ్ చేస్తూ,రిమ్స్, ఆదిలాబాద్ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్ లకావత్, ఆర్థోపెడి క్స్ ప్రొఫెసర్, జిఎంసి, కెబి ఆసిఫాబాద్,ను జిఎంసి, కెబి ఆసిఫాబాద్ నియమించారు. ఆయన రిలీవ్ అయిన ఫలితంగా, డాక్టర్ జి. శ్రీలక్ష్మి, జిఎంసి, కెబి ఆసిఫా బాద్ పాథాలజీ ప్రొఫెసర్, జి ఎంసి, కెబి ఆసిఫాబాద్ ఇ న్చార్జ్ ప్రిన్సిపాల్‌గా నియ మించబడ్డారు.ఈ ఉత్తర్వులు తక్షణమే అమలు లోకి వస్తాయని,తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు హైదరాబాద్ వైద్య విద్యా సంచాలకులు తదనుగుణంగా అవసరమై న చర్యలు తీసుకు ని, పాటించినట్లు ప్రభు త్వానికి నివేదించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిష్టినా జెడ్. చొంగు తెలిపారు.

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా తన సొంత ఖర్చులతో పిల్లలకు నోట్ బుక్, పెన్నులు,చాక్లెట్లు పంపిణీ చేసిన

సామాజిక కార్యకర్త, మాజీ వార్డ్ సభ్యులు మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ ఎండి. ఇఫ్తాత్ హుస్సేన్



నవంబర్14,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని సోన్ పెట్ ఉర్దూ మీడియం పాఠశా లలో ఈరోజు జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సిర్పూర్(టి) సామాజిక కార్యకర్త,మాజీ వార్డు సభ్యులు, మాజీ పాఠశాల కమిటీ చైర్మన్ ఎండి.ఇఫ్తత్ హుస్సేన్ తన సొంత ఖర్చుతో పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు,చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాఫీల్ అహ్మద్, ఉపాధ్యాయురాలు ఫర్హా నాజ్, హాఫిజ్, ఆరిఫ్,అబ్దుల్ జమీల్, పాఠశాల పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా బాలల గ్రామసభ నిర్వహణ



సోనాల, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందనే నినాదానికి ప్రతిరూపంగా, చిల్డ్రన్స్ డే (జవహర్‌లాల్ నెహ్రూ జయంతి) సందర్భంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం బాలల గ్రామసభ అత్యంత ఉత్సాహంగా మరియు వినూత్న రీతిలో నిర్వహించారు. పాఠశాలలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశానికి గ్రామ సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రత్నాకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో యువకులు హాజరయ్యారు.

ఘనంగా బాలల దినోత్సవం



బోథ్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంస్కరణ క్రమశిక్షణ లో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహిం చారు. అనంతరం పలు ఆహార పదార్థాల స్టాల్లను ప్రదర్శించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం ప్రిన్సిపల్ అనురాధ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత భవిష్యత్తు తారలు అని పేర్కొన్నారు. క్రమశిక్షణ పెద్దల పట్ల గౌరవ మర్యాదలను పాటిస్తూ ఉత్తమ పౌరులుగా సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదువుతూ ఉన్నత లక్ష్యాలతో ముందుకెళుతూ శిఖరాలను అధిరో హించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ప్రవీణ్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, శోభ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆర్థిక సాయం





మంచిర్యాల, 14,నవంబర్ (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదం లో యువకుల ను కోల్పోయిన బాధిత కుటుం బాలకు మంచి ర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అండగా నిలిచారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ, 31వ డివిజన్లకు చెందిన యువకులు ఇటీవల గుడిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, 31వ డివిజన్ కార్పొరే టర్ తాళ్ల సంపత్ రెడ్డి, 3వ డివిజన్ నాయకులు పత్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.